

అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) ఉరుసు మహోత్సవం సందర్భంగా కలెక్టర్ వి. విజయ్ రామరాజుకి ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఉరుసు నిర్వాహకులు, మత పెద్దలు


# సూర్య

నేటి దినపత్రిక

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 16 నవంబర్ 2023 : పేజీలు 10


## బీటెక్ రవి అరెస్టు హేయమైన చర్య

### -టిడిపి ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** పది నెలల కింద జరిగినటువంటి సంఘటనను ఆధారంగా చేసుకొని పది నెలల నుండి ప్రజలలో ఉన్నటువంటి బీటెక్ రవిని అరెస్ట్ చేయడం హేయమైన చర్యాని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పోలీసుల తీరుపై ధ్వజమెత్తారు. బుధవారం మాజీ టిడిపి ఎమ్మెల్సీ బీటెక్ రవిని అర్ధరాత్రి అదుపులోనికి తీసుకొని రిమాండ్ కు తరలించడం పట్ల రాంగోపాల్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఇది వైసీపీ ప్రభుత్వ పక్షపాత ధోరణికి ఉదాహరణ అని పది నెలల కిందట జరిగినటువంటి విషయానికి సంబంధించి 324 కేసు నమోదు చేసి నేడు అరెస్టు చేయడం దారుణమని కేసు తీవ్రతను బట్టి పది నెలలలో ఎప్పుడైనా అరెస్టు చేయవలసి ఉందని అలా కాకుండా నిత్యం ప్రజల్లోనే ఉన్నటువంటి బీటెక్ రవిని కేవలం స్వార్ధ రాజకీయాలతో అదుపులోనికి తీసుకొని పొంతన లేని సమాధానాలను పోలీసులు తెలియజేస్తున్నారని, బీటెక్ రవి అందుబాటులో లేకపోవడం కారణంగానే అదుపులోనికి తీసుకోలేదంటూ ఒకసారి, ఇటీవల క్రికెట్ బెట్టింగ్లకు సంబంధించి కేసులలో అదుపులోకి తీసుకున్నామని మరొకసారి, పొంతన లేని సమాధానాలు తెలుపుతున్నార న్నారు. ఇటీవల ఎస్పీని కలిసినప్పుడు కూడా ఇలాంటి విషయాలు చర్చకు రాలేదని కేవలం వ్యక్తిగత కక్షలతోనే టిడిపి నాయకులను అరెస్టు చేసి అక్రమ కేసులు బలాయించి వారి ధైర్యాన్ని కోల్పోయే విధంగా మానసికంగా దెబ్బతీస్తున్నారని వాటిలో భాగమే ప్రొద్దుటూరు ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ ను ఒక హత్యకు సంబంధించి అరెస్ట్ చేయడం నేడు బీటెక్ రవిపై సెక్షన్లు మార్చి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం వంటి విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని ఇది కేవలం వైసిపి ప్రభుత్వ కుట్ర రాజకీయాలతోనూ పోలీసుల అసమర్ధత కారణంగానే జరుగుతున్నాయని, నాయకులు వస్తుంటారు పోతుంటారని అలాంటివారు అందించే ఆంక్షలు అమలుపరుస్తూ ఇటువంటి చర్యలకు పాల్పడం పోలీసులకు తగదని వీటన్నింటిని పరిగణములోకి తీసుకొని రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని అప్పుడు వీటన్నింటినీ కచ్చితంగా నిలదీస్తామని కావున పోలీసులు ప్రభుత్వం పారదర్శకంగా పరిపాలించే పరిస్థితులను సృష్టించాలని వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మోడల్ సిటీగా రాయచోటి

### -అధునాతన హంగులతో మున్సిపల్ సభా భవనం ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరూ గర్వించాలి : కలెక్టర్ గిరీష పిఎస్

### -రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటి : ఎమ్మెల్యే గడికోట

**అన్నయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని మోడల్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ మున్సిపల్ సభాభవనాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరిష పిఎస్ మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లా ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. త్వరలో రాయచోటి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక







మోడల్ సిటీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గతంలో రాయచోటిలో నీటి సమస్య అధికంగా ఉండేదని ప్రస్తుతం వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా పట్టణానికి నీటి సరఫరా చేస్తూ నీటి ఎద్దడి నివారించడం జరిగిందన్నారు. త్వరలో మున్సిపాలిటీకి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఎక్కడా లేని విధంగా రింగ్ రోడ్డు ఏర్పాటు మరియు క్రికెట్ స్టేడియం, శిల్పారామం, పార్కులు, వీధులలో రోడ్లు ఏర్పాటు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరూ రాయచోటిలో నివాసముండాలి, అక్కడ ఒక ఇల్లు కట్టుకోవాలని అందరూ ఈ ప్రాంతం వైపు తొంగి చూసే విధంగా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దాదాపు 2.40 కోట్ల

మిగతా 2లో

## ఓటమి భయంతోనే బీటెక్ రవి అరెస్ట్

### -మాజీ ఎమ్మెల్యే లింగా రెడ్డి





**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** పులివెందులలో జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది అందుకే పులివెందుల టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి ని అరెస్ట్ చేశారని మాజీ ఎమ్మెల్యే లింగా రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అన్నది వారికే తెలియడం లేదన్నారు. రవిని అక్రమంగా నాన్ బైలబుల్ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే రవిని అరెస్ట్ చేశారన్నారు. నిన్న రవి, మొన్న ప్రవీణ్ ఇద్దరు టిడిపి ఇంచార్జిలను అరెస్ట్ చేయించారని,

మిగతా 2లో

## టిడిపి నేతలకు రైతులు గుర్తొచ్చారా...

### -ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ టిడిపి అధిష్టానానికి, నాయకులకు రైతులు గుర్తుకు వచ్చారా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబరులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలలో మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు వరద పర్యటించి రైతులకు తమ ప్రభుత్వం పట్ల అసత్య ప్రచారాలు చేశారని, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు, మాజీ ఎమ్మెల్యే వరదకు రైతుల పట్ల కనీస గౌరవం లేదని, రాజుపాలెం మండలంలో రైతులు ఆనందంగా ఉన్నారని, జగన్ సర్కార్ ఇక్కడి రైతుల గురించి పట్టించుకోవడం లేదనేది అసత్యం అని అన్నారు. 14 సంవత్సరాల బాబు పాలనలో రైతులకు వరగబెట్టిందేమీ లేదని, టిడిపి హయాంలో పంట నష్టం వచ్చే సమయానికి రైతు ఏ పంట వేశారో కూడా మరిచిపోయారని, రాజుపాలెం మండలంలో రైతులకు గతంలో నష్టపరిహారం తమ ప్రభుత్వం ద్వారానే అందిందని, ఖరీఫ్ సీజన్ నందు 6544 ఎకరాలను, రబీలో 5219 ఎకరాలను ఈక్రా బుకింగ్ చేశారని అన్నారు. రబీలో

మిగతా 2లో

## అవినీతిని నిర్మూలించేందుకే పొత్తు

### - మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించేందుకే టిడిపి జనసేన కలిశాయని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారము ఉదయము రాయచోటి పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టిడిపి జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి నిర్మూలించేందుకే టిడిపి జనసేన కలిశాయని రాబోయే 2024 ఎన్నికలలో టిడిపి జనసేన పార్టీల జెండాఎగరడం ఖాయమని అన్నారు. అంతేకాక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యక్రమాల కోసం ప్రజలను కలవడం కోసం వైజాగ్ వెళుంటే ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు కల్పించడమే కాకుండా ఆయన అడ్డుకున్నారు అలాగే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై

మిగతా 2లో



# సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను విజయవంతం చేయండి



**చిన్నమండెం మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నవంబర్ 24, 25వ తేదీన రాయచోటిలో నిర్వహించబోయే కలామ్స్ విజన్-2023 సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో ను విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డెన్న , ప్రాజెక్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్ కోరారు. బుదవారం మల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ రూపొందించిన కలాం విజన్ సైంటిఫికల్ ఎక్స్ పో కరపత్రాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనల పెంపొందించడానికి సైంటిఫికల్ ప్రాజెక్ట్ ఎక్స్ పో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రైవేట్, కార్పొరేట్ గవర్నమెంట్, విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ ప్రాజెక్టులను ప్రదర్శించవచ్చు అన్నారు.రిజిస్ట్రేషన్ కొరకు 6281453550, 9391932752 నంబర్లకు సంప్రదించవచ్చు అన్నారు. ప్రాజెక్ట్ రూపొందించిన ప్రతి విద్యార్థికి ప్రశంసపత్రం మరియు జ్ఞాపకా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉండే ప్రతి ఒక్క పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వినయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రెడ్డి ముని సుధాకర్, వెంకట రమణ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సొంత గూటికి నేతలు రావాలి



**రాయచోటి, మేజర్ న్యూస్:**దేశంలో రాజకీయ పరిమాణాలు శర వేగంగా మారుతున్నాయని ప్రస్తుత పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని డిసిసి మైనార్టీ ఛైర్మెన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పుంజు కుంటుందని, 2024 కేంద్రంలో అధికారం చేపట్టే దిశగా వుందని ఆయన చెప్పారు. మంగళవారం తమ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరగ బోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశంలో ప్రజలు బిజెపి పాలనపై పూర్తిస్థాయిలో వ్యతిరేకంగా ఉంటూ పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపు తున్నారని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో అనూహ్యం గా పుంజుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూ జిల్లా లో వివిధ హోదాలలో పనిచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకు లు తిరిగి కాంగ్రెస్ సొంత గూటీ కి నేతలు రావాలని, ఘర్ వాపసి కావాలని ఆయన వారిని కోరారు.

# గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలని,వీటిని విద్యార్థి,యువత సద్వినియోగం చేసుకోవాలని కురబలకోట సర్పంచ్ సుజాత పేర్కొన్నారు.56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ మధుబాల మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ ఆదేశాల మేరకు బుధవారం కురబలకోట శాఖగ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది.శాఖ గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ సుజాత హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞానాన్ని పెంచుకోవడానికి పుస్తక పఠనం ఎంతో దోహదపడుతుందన్నారు.గ్రంథాలయాల ఆవశ్యకత,విశిష్టతను వివరించారు. విజ్ఞాన గ్రంథాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాను ఉపయోగించు కోవాలని, పుస్తకాల ద్వారా జ్ఞాన సముపార్జన పెంపొందించుకోవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.పద్మావతమ్మ,ప్రసాద్ మరియు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తకాల ప్రదర్శన

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా బుధవారం యర్రగుంట్ల శాఖ గ్రంథాలయం నందు నగర మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ప్రతి ఒక్కరూ గ్రంథాల సభ్యత్వం తీసుకుని మంచి మంచి పుస్తకాలు చదువుకొని, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, గ్రంథాలయాలు అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ సందర్భంగా రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి మాట్లాడుతూ ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి మంచి పుస్తకాలను చదవటం వాటిని పూర్తిగా అర్థం చేసుకొని మంచి అలవాట్లు నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్వేలి గ్రంథాలయంలో...

**చిట్వేలి మేజర్ న్యూస్:**

అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలి గ్రంథాలయంలో వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు ఈ చిట్వేలు మండలం ఎంఈఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఇతిహాసాలు చందమామ కథలు పిల్లలకు జ్ఞానాన్ని పెంచే విధంగా వాళ్లకు కావాల్సిన పుస్తకాలు అన్నిటిని ఎప్పుడు అందుబాటులో ఉంచుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు కే శ్రీనివాసులు చిట్వేలు మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ విజయ్ కుమారి చిట్వేలు హ్యూమన్ రైట్స్ చైర్మన్ జనార్ధన రిటైర్డ్ ఆయుర్వేదిక్ డాక్టర్ ఎదురు వేద పాత్రికేయుడు నాగరాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఓటమి భయంతోనే బీటెక్ రవి అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)** రెండు తప్పుడు కేసులే అని స్పష్టంచేశారు. ఫిబ్రవరి ఆఖరుకు ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, ఆ క్రమంలోనే ఓటమి భయంతోనే తప్పుడు కేసులు బనాయించటం వైసీపీ కి పరిపాటిగా మారిందని విమర్శించారు. కనీసం 2నెలలు బయటికి రాకుండా కేసులు బానాయిస్తున్నారని, తప్పుడు పనులు, అవినీతి, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు చేయకుంటే వైసీపీ గెలిచే అవకాశం లేదన్నారు. ఓటమి భయం, అభద్రతా భావం వెంటాడుతోంది, అందుకే బాబు పై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపారని దుయ్యబట్టారు. పుంగనూరులో వందల మంది పోలీసులు వుండగా బాబు వైసీపీ కార్యకర్తల పై దాడి అని కేసు నమోదు చేశారన్నారు. లోకేష్ కడపకు వచ్చిన సందర్భంలో రవి పై కేసు నమోదు చేశారన్నారు. టిడిపి నాయకులకు చాలా మందికి వారిపై నమోదైన కేసుల విషయం తెలియదన్నారు. సెక్యూరిటీ సిబ్బంది నీ కొట్టారని కేసు నమోదు చేసి రవిని అరెస్ట్ చేశారన్నారు. పులివెందులలో నాగమ్మ అనే మహిళ హత్యా మానభంగం జరిగాయి అని తాము అక్కడికి వెళితే తమపై కూడా కేసు నమోదు చేశారన్నారు. చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తే తప్పా అని ప్రశ్నించారు. రూల్ ఆఫ్ లా ఆంధ్ర ప్రదేశ్ లో ఉందా అన్నారు. రవిని దొంగగా పిలుచుకొని వెళ్లారు కిడ్నాపర్ల వలె అన్నారు. ప్రజలలో వుంటు రవి గత పది నెలలుగా చాలా కార్యక్రమాలు చేశారు. మరి ఇన్ని రోజుల నుండి ఎందుకు అరెస్ట్ చేశారన్నారు. ఇంచార్జి లను అరెస్ట్ చేసి ఎన్నికలు జరపాలని చూస్తున్నారని, పోలీసులు కూడా ఉనికిని కోల్పోయారన్నారు. సీఎం లేదా ఆయన కుటుంబ సభ్యులను విమర్శిస్తే ఆస్తులు జప్తు చేస్తామని అంటున్నారని, బాబు తో సహా ఇంచార్జి లను ముఖ్య నాయకులను అరెస్ట్ చేస్తుంటే జగన్ ఎందుకు కావాలని ప్రశ్నించారు. కడప జిల్లా పరువు సీఎం జగన్ తీసేసారని, జిల్లా ప్రజల కు తలవొంపు అన్నారు. ప్రవీణ్ గాంధీ రోడ్ పై హత్యాయత్నం జరిగిన సమయంలో అక్కడ లేరని, అది యాదృచ్ఛికంగా జరిగిన సంఘటన అని, ఇరు పార్టీ కార్యకర్తల గొడవలు సాధారణమే, కానీ అందుకు ఇంచార్జి పై కేసులు నమోదు చేయటం ఏంటన్నారు. బిటెక్ రవి అరెస్ట్ ను ఖండిస్తున్నామని, ప్రజలకు వైసీపీ దాష్టికాన్ని తెలియ చేస్తున్నామన్నారు. పోలీసులను అడ్డు పెట్టుకొని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీ నాయకులు బయట తిరగకుండా ఇలా కేసులు నమోదు చేస్తున్నారని, ముఖ్య నాయకులను అరెస్ట్ చేసినా అభ్యర్థులను గెలిపించుకునే సత్తా మాకు ఉందని వివరించారు. టిడిపి హయాంలో ఇలాంటి అక్రమ కేసులు లేవని వెంటనే తప్పుడు కేసులు తొలగించి, అక్రమంగా అరెస్టు చేసిన తమ నాయకులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్నది టిడిపి ప్రభుత్వం కావున పోలీసులు గుర్తు యెరిగి ప్రవర్తించాలని తెలిపారు.

# గ్రంథాలయ వార్షికోత్సవాలు

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని స్థానిక లింగాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవంలో భాగంగా డాక్టర్ సుభాషిని మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉంటాయని పిల్లలు గానీ పెద్దలు గానీ ఖాళీగా ఉన్న సమయంలో ఈ గ్రంథాలయంలలోని పుస్తకాలను చదివి వినియోగించుకోవాలని. డాక్టర్ సుభాషిని అన్నారు.అలాగే గ్రంథాలయ అధికారి జయమ్మ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు అలాగే విద్యార్థులకు గేమ్స్ ఆడించామన్నారు.

# కలమల్లలో మా నమ్మకం నువ్వే జగన్

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:**మండలంలోని కలమల్ల గ్రామం లో ఒకటో సచివాలయ నందు వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ గరిశా శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి మేకల వీర భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రహంసల్లయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాలికలకు హెల్త్ ఎడ్యుకేషన్‌పై అవగాహన




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మదర్ థెరెసా ఫౌండేషన్ మరియు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంయుక్త ఆధ్వర్యం తో బుధవారం కలసపాడు సెయింట్ ఆంటోనీస్ స్కూల్ నందు హెల్త్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ మీద అవగాహన కల్పించి మరియు ఆడపిల్లలందరికీ మెన్స్ట్రూపీడియా కామిక్ అనే పుస్తకాన్ని అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో మదర్ థెరెసా ఫౌండేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చిత్తా మేరి ప్రజ్వలా రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లలకు నెలసరి సమస్యలపై ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తీసుకోవాల్సిన ఆహార పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు.

# మోడల్ సిటీగా రాయచోటి

**(మొదటి పేజీ తరువాయి)**రూపాయలతో భారీ మున్సిపల్ కౌన్సిల్ హాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మీటింగ్ హాల్ నందు పెద్ద పెద్ద సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. దీంతోపాటు అన్ని ప్రభుత్వ భవనాలు వెంటనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అన్నమయ్య నూతన జిల్లా ఏర్పడినప్పటి నుంచి జిల్లా యంత్రాంగం రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుల, మత, ప్రాంత, భేదాలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాయచోటి ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చేయడం జరుగుతోందన్నాం కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుల్ రెహ్మాన్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాద్ రెడ్డి, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, మార్కెట్ కమిటీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




# టిడిపి నేతలకు రైతులు గుర్తొచ్చారో...

**(మొదటి పేజీ తరువాయి)**సాంకేతిక కారణాల వలన ఈ క్రాప్ బుకింగ్ పూర్తిగా చేయలేకపోయామని, 6080 క్వింటాళ్ల విత్తనాలను 40 శాతం సబ్సిడీతో రైతు భరోసా కేంద్రాల ద్వారా రాజుపాలెం మండలంలో తమ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన తెలిపారు. రాజుపాలెం మండలానికి చెందిన రైతులకు వివిధ స్కీముల ద్వారా దాదాపు 113 కోట్ల 68 లక్షల రూపాయలు ప్రభుత్వం తరపున లబ్ధి చేకూరిందని, ఆర్బికే ల ద్వారా సూచనలు సలహాలు ఇస్తూ వ్యవసాయ పనిముట్లు పై ఆరు లక్షల చొప్పున సబ్సిడీ 12 గ్రూపులకు ఇచ్చామని, అలాంటిది తమ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే వరద ఆరోపణలు చేయటం సబబు కాదని, బాబు ఏనాడు రైతులు గురించి మాట్లాడిన దాఖలాలు లేవని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, పిట్టా బాలాజీ, కమల్ భాష, రాయపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని నిర్మూలించేందుకే పొత్తు

**(మొదటి పేజీ తరువాయి)** కేసులు పెడుతూ వేధించడమే కాకుండా టీడీపీ కార్యాలయం పై దాడి చేసినారు రాష్ట్రాన్ని అరాచక వైకాపా నుండి రక్షించేందుకే తెలుగుదేశం జనసేన రెండు పార్టీలు కలసి ప్రజాపక్షాన పోరాటం చేస్తూ గ్రామస్థాయి నుండి రెండు పార్టీలు కలిసి సమన్వయంతో పనిచేయటమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణతో అన్నదమ్ముల వలె కలిసి పోరాడుతామని తెలియజేశారు ఈ సందర్భంగా జనసేన ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని జనసేన, టిడిపి నిర్ణయించుకున్నాయని పార్టీ అధినేత నిర్ణయమే మాకు శిరోధార్యం అని తెలియజేశారు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల కాధర్ భాష, జనసేన రాష్ట్ర కార్యదర్శి రాజంపేట పార్లమెంటరీ ఇంచార్జ్ ముఖరం చాన్, జనసేన పార్టీ రాయచోటి ఇంచార్జ్ షేక్ హాసన్ భాష, రామా శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి టిడిపి నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పిల్లలు గ్రంథాలయంలో పుస్తకాలు బాగా చదవాలి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయములకు వెళ్లి పుస్తకాలను బాగా చదవాలని అప్పుడే వారికి జ్ఞాపకశక్తి పెరుగుతుందని దువ్వూరు గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు శాఖ గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శనలో పెట్టామని, పిల్లలు కథల పుస్తకాలు బొమ్మల పుస్తకాలు చూసి జ్ఞాపకశక్తి పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో పిల్లలుమరియురిటైర్డ్ టీచర్ మరియు పాఠకులు 30 మంది పాల్గొనడం జరిగింది అని గ్రంథాలయ అధికారి కె శ్రీనివాసరావు తెలిపారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** పట్టణంలోని తొమ్మిదవ వార్డు పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు స్వీకరించి, సంతోషంగా ఉన్నారని, ఆయన తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ 11 కొట్ల 84 లక్షల మేర లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాయిఈశ్వరి, శివ, వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సురక్ష పాలన జగనన్నకే సాధ్యం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రజలందరూ సంక్షేమ పాలనకు ముఖ్యమంత్రి వివక్షతకు తావు లేకుండా ,ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని రైల్వేకోడూరు మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు.ఆయన బుధవారం మండలంలోని బొజ్జవారిపల్లె నందు వై ఏపీ నీడ్ జగన్, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాల 10 కోట్ల 70 లక్షలకు పైబడి డిబిడి నాన్ డిబిడి ద్వారా మంజూరైన పథకాలన్నీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అన్నిటిని చక్కటి రూపకల్పన చేస్తూ, అందరి మన్నలను చూపుతూ ప్రజల ఆదర్శ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశ చరిత్రలో పార్టీలకతీతంగా కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైస్ఎంపిపి ధజా రెడ్డి కొనియాడారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బయ్య రైల్వే కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, మావిళ్ళ సుబ్రహ్మణ్యం తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**వల్లూరు మేజర్ న్యూస్:** వల్లూరు మండలం వల్లూరులో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బి మంజుల, 30 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి ఆటల పోటీలు గ్రంథాలయ అధికారిని డి వెంకటేశ్వరమ్మ నిర్వహించారు.

# నిత్యం ప్రజల్లో ఉండే బీటెక్ రవిని అరెస్టు చేసేందుకు 9 నెలల సమయం పట్టిందా?

### -బిటెక్ కు బెయిల్ రాకుండా జైల్లో ఉంచేందుకే సెక్షన్ 333ని చేర్చారా!

### -ఏఎస్ఐకి తీవ్ర గాయమైందని ఏనాడు చెప్పలేదే?



**పులివెందుల మేజర్ న్యూస్:** నిత్యం ప్రజల్లో ఉండడమే కాక, గత ఎస్పీ అన్బు రాజన్ ను పలు సార్లు, ప్రస్తుత ఎస్పి సిద్ధార్థ కౌశల్ ను ఒకసారి కలవడమే కాక, జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నప్పటికీ తెదేపా పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవిని అరెస్టుచేయని పోలీసులు 9 నెలల అనంతరం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అరెస్టు చేయడం తెదేపా శ్రేణుల్ని భయభ్రాంతులను చేసేందుకేనని, బిటెక్ రవి చరిస్మాకు భయపడేనని టిడిపి నాయకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని బిటెక్ రవి స్వగృహంలో బీటెక్ రవి సతీమణి శ్రీమతి మా రెడ్డి లతారెడ్డిని పరామర్శించారు. జరిగిన విషయాలు అడిగి తెలుసుకుని, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. తెదేపా అంతా బిటెక్ రవి వెంటే ఉంటుందని భరోసా కల్పించారు. బిటెక్ రవి సమీప బంధువు, తెదేపా సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, మాజీ ప్రభుత్వ న్యాయవాది గడ్డా గురప్ప, తెదేపా లింగాల మండల అధ్యక్షుడు ఎమ్మనూరు విశ్వనాథరెడ్డి, తెదేపా పులివెందుల ఆర్టీఎస్ కోఆర్డినేటర్ కుప్పాల విజయవర్ధన్ రెడ్డిలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిటెక్ రవికి బెయిల్ రాకుండా ఉండేందుకు సెక్షన్ 333ను అదనంగా చేర్చారని, ఒకవేళ ఈ కేసులో బెయిల్ వస్తే జైలు నుండి బయటకు రాకుండా ఉండేందుకు క్రికెట్ బెట్టింగ్ కేసు పెట్టారని ఇది పోలీసుల వింత ధోరణికి, వైసీపీ ప్రభుత్వ పక్షపాత ధోరణికి ప్రత్యక్ష నిదర్శనమని రెడ్యం వివరించారులి. ఏఎస్ఐకి తీవ్ర గాయాలైయినప్పుడు ఏనాడు ఆ విషయం పోలీసులు ప్రస్తావించలేదని, ఒక పోలీస్ అధికారికి తీవ్ర గాయాలైనప్పుడు బిటెక్ రవి అందుబాటులో ఉన్నా ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాకమ్మ కథలతో బిటెక్ రవిని జైలుకు పంపి భయభ్రాంతులను. లిచేయాలనుకోవడం పగటికలేనని, భ్రమేనని రెడ్యం స్పష్టం చేశారు. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ తో విచారణ చేయించాలని ఆయన సవాల్ విసిరారు.

# సంతృప్త స్థాయిలో.. పరిష్కారం అందాలి

### - కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీదారులకు పారదర్శకంగా, సంతృప్త స్థాయిలో నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ సభాభవన్ లో మండలస్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు సచివాలయ పరిధిలోనే పరిష్కారం కావాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను మండలస్థాయిలో పరిష్కరించే దిశగా మండలస్థాయిలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామ స్థాయి సమస్యలు, మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని, ఏ ఒక్కరూ తాత్సారం, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సమస్యలను నేరుగా సంబందిత అధికారులే పరిష్కరిస్తారని.. స్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, ప్రజా ప్రతినిధులు, ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని మండల సచివాలయ గృహ సారథుల కన్వీనర్ ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారంమండల పరిధిలోని చింతకుంట 2 సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందు కు కావాలంటే అనే కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల సచివాలయాల, గృహసారదుల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగనన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వారు తెలిపారు. గ్రామం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎవరూ ఎన్నీ పన్నాగాలు చేసినా రానున్న ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారం చేపడుతుందని అన్నారు, వైకాపా నేత ఏమి రెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ చింతకుంట2 సచివాలయం నందు డిబి టి, నాన్ డిబిటి ద్వారా పలు అభివృద్ధి పథకాల ద్వారా దాదాపు 15 కోట్ల 50 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వరరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ కిరాకి మహబూబ్ బాషా ,సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిరెడ్డి ప్రతాపరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు పార్థసారధి రెడ్డి, రామలక్షుమ్మ, గృహ సారథులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రావాలి-సంక్షేమాలు కొనసాగాలి

### -పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** మళ్లీ జగన్ రాకతోనే సంక్షేమాల పరంపర కొనసాగి పేదల ఆర్థిక అభివృద్ధికి మరిన్ని అడుగులు పడతాయని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వై.ఏపీ. నీడ్స్ జగనన్న కార్యక్రమంలో భాగంగా రాజీవ్ కాలనీ సచివాలయం నందు సచివాలయంకు సంబంధించిన ప్రజలకు ఇప్పటి వరకు 30కోట్ల 73 లక్షల61 వేల 665 రూపాయల మొత్తం వెచ్చించి డిష్ ప్లే బోర్డ్ ఏర్పాటును మున్సిపల్ ఇంచార్జి శ్రీ వై.ఎస్.మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. వాటిలో భాగంగా అనంతరం రింగ్ రోడ్డు సర్కిల్లో వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలవేసి పార్టీ జండాను ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ గారు,వైస్ ఛైర్మన్ హఫీజ్, స్టేట్ సివిల్ సప్లిస్ డైరెక్టర్,పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి,జె.సి.ఎస్.ఇంచార్జ్ లు చంద్రమౌళి, కిషోర్,బాల అశ్వర్ట్ రెడ్డి,కొండయ్య, కన్వీనర్లు కో ఆప్షన్ చంద్రమౌళి కుల్లాయప్ప,పవన్,భారతి,కౌన్సిలర్లు,నాయకులు పద్మనాభరెడ్డి, వీరారెడ్డి,సంపత్,రాజేష్, రసూల్,ఓబులేష్, శివ,శ్రీరాములు, కమిషనర్ నరసింహారెడ్డి, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గృహసారదులు,ప్రజలు పాల్గొన్నారు.

# 20 లీటర్ల నాటు సారా స్వాధీనం వ్యక్తి అరెస్ట్



**కె.వి పల్లి మేజర్ న్యూస్:**రోజు రాబడిన సమాచారము మేరకు కె.వి పల్లి మండలము, రెడ్డివారిపల్లి కాలనీ, గ్యారం పల్లి గ్రామములో బుధవారం దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన జానకిరామ్, తండ్రి గంగయ్య అను అతను 20 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని సెబ్ సీఐ గురు ప్రసాద్ తెలిపారు ఈ దాడులలో ఎస్ఐ లక్ష్మి నరసయ్య, సిబ్బంది మునిసుందరం లు సుధాకర్, బాలకృష్ణలు పాల్గొన్నారు.

# ప్రతి జనసైనికుడికి అన్నివిధాలా అండగా ఉంటాం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ప్రతి జనసైనికుడి కుటుంబానికి అండగా వుంటుందని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు.జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడిగా వున్న బి.ఈశ్వరయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.క్రియాశీలక సభ్యుడిగా ఉన్న ఈశ్వరయ్య కుటుంబానికి పార్టీ అండగా నిలిచింది.ఈశ్వరయ్య సతీమణి రెడ్డెమ్మకు పార్టీ నుండి రూ.50 వేల రూపాయల చెక్ పార్టీ కార్యాలయం నుండి పంపించారు.బుధవారం జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అడపా సురేంద్ర ఆద్వర్యంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి చేతుల మీదుగా రెడ్డెమ్మకు అందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్,రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు,రెడ్డెమ్మ,నారాయణ స్వామి,పవన్ శంకర,రెడ్డి శేఖర్ రెడ్డి,గంగులప్ప,నరసింహ,సుధాకర్,హరి,నాగరాజ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని ప్రజల ఓట్ల ద్వారా కాపాడండి

**-మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** రాష్ట్రాన్ని వైసీపీ కబంధ హస్తాల నుండి ప్రజలు ఓట్ల ద్వారా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కోరారు. బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 13వరోజు 15వవార్డు బాలాజీ నగర్ మైదుకూరురోడ్డులలో తెలుగుదేశంపార్టీ ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేసే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటికి వెళ్లి ప్రచారంచేస్తూ ఓట్లను వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగనుమిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు బాదుబోయిన సుబ్బారావు, పాములేటి, నరసింహులు, చైతన్య యాదవ్, శ్రీనివాసుల యాదవ్, నగనూరుపల్లె గురప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలించాలి : సిడిపిఓ

**కలికిరి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిపిఓ భారతి అన్నారు.బుధవారం కలికిరి మండల అభివృద్ధి కార్యాలయం నందు బాల్య వివాహాల చట్టంపై అవగాహన కార్యక్రమం ఎంపీడీవో గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని తెలిపారు. తదనంతరం సమావేశంలో ఉన్నటువంటి అధికారులు అందరి చేత బాల్య వివాహాల చట్టంపై అవగాహన కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య యాదవ్, ఎమ్మార్వో భాగ్యలత, ఎంఈఓ లు వన్ అండ్ టూ, ప్రధానోపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, ఐసీడీసీ సూపర్వైజర్లు అరుంధతి, రెడ్డి సర్తాజ్, ఈఓఆర్డి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## బిటెక్ రవి అరెస్టుపై ఖండన



**వేంపల్లె మేజర్ న్యూస్:** టిడిపి పులివెందుల ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)ని పోలీసులు అక్రమ అరెస్టు చేయడంపై ఆ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ షబ్బీర్ ఖండించారు. బుధవారం స్థానిక టిడిపి నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రశ్నించిన వారిపై, నిలదీసిన వారిపై అక్రమ కేసులు పెట్టడమే పనిగా వైకాపా ప్రభుత్వం పెట్టుకుందన్నారు. మంగళవారం రాత్రి పోలీసులు దారికాచి బిటెక్ రవిని అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. అక్రమ కేసులతో టిడిపి నాయకులను అడ్డుకోలేరన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరికపు పాలనలో ఉన్నామా? అని ప్రశ్నించారు. కేవలం కక్ష సాధింపు రాజకీయాల్లో భాగంగానే కేసులు పెట్టి, బిటెక్ రవిని అక్రమ అరెస్టు చేసినట్లు ఆరోపించారు. సంటెన్న, చంద్రమౌళి, అల్లాబకష్, పివి రమణ, నాగభూషణం, ఇలియాస్, షరీఫ్, మహేష్, బాషా, శివయ్య పాల్గొన్నారు.

## ఐదుగురికి అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారాలు



**పీలేరు మేజర్ న్యూస్:** 2023 సంవత్సరానికి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారాలను వివిధ రంగాలకు చెందిన ఐదుగురు పీలేరు వాసులు అందుకున్నారు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి ఆఫీసర్స్ క్లబ్ లో జరిగిన ఈ పురస్కారాల ప్రధానోత్సవంలో పీలేరుకు చెందిన ప్రముఖ బహుభాషా అంతర్జాతీయ కళాకారుడు, పాత్రికేయుడు షేక్ ఖాదర్ బాష, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ మొదటి మహిళా కార్యదర్శి, కళాకారిణి గండికోట ప్రమీల, కూచిపూడి నృత్య కళాకారిణి పాలగిరి హరిత, ప్రముఖ ఆర్గానిక్ వ్యవసాయ ప్రోత్సాహక ఆదర్శ రైతు ఎస్. బోదేషా వలి, అమాక్ట్స్ సంస్థ సీఈఓ డాక్టర్ జి. దశరథ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా డాక్టర్ జి. దశరథ రెడ్డి, ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ రమేష్ నాథ్, డాక్టర్ రాఘవరెడ్డి, రాస్ నాగరాజు, ఎన్. సత్యనారాయణ రాజు, గొల్లపూడి మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**ముద్దనూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రం అయినా ముద్దనూరు లో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగింది ,మంగపట్నం గ్రామానికి చెందిన బూసుపల్లి వీరారెడ్డి 1,70,000, చిన్నదుద్యాల గ్రామం భూమిరెడ్డి రుక్మిణీదేవి 1,30,000,యామవరం గ్రామం గండు ప్రశాంతి 45,000, యామవరం లక్ష్మీదేవి 1,10,000, నలుగురు లబ్ధిదారులకు 4,55,000 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మాజీ మునిరాజారెడ్డి అందజేశారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

**సుండుపల్లి మేజర్ న్యూస్:** బుధవారం సుండుపల్లె మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్పందనలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ మాట్లాడుతూ సమస్యలను అర్జీల రూపంలో అందజేస్తే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయగా జాయింట్ కలెక్టర్ వాటిని పరిశీలించి పరిష్కారం కోసం అక్కడే వున్న ఆయా శాఖల అధికారులకు ఇంటి స్థలాలు,పక్కగృహాలు, పెన్షన్ల కోసం కొందరు,మండల కేంద్రమైన సుండుపల్లెతో పాటు, పెద్ద బలిజపల్లె గ్రామాలలో మురికి నీటి కాల్వల నిర్మాణం కోసం ప్రజలు తమ వినతి పత్రాలను జాయింట్ కలెక్టర్ కు అందజేసి పరిష్కరించాలని కోరారు.

# ప్రజల కలలను సహకారం చేస్తున్న ఎమ్మెల్యే





**-సమిష్టి కృషితో సుందరమైన, ఆదర్శ మున్సిపాలిటీగా**

**-మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాషా**

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటి ప్రజల కలలను సాకారం చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాయచోటి పట్టణ అభివృద్ధి గూర్చి చెప్పాలంటే ఎమ్మెల్యే గా శ్రీకాంత్ రెడ్డి రాక ముందు ఎలా ఉంది, వచ్చిన తరువాత ఎలా వుందో అభివృద్ధి కళ్ళకు కట్టినట్లుగా కనపడుతోందన్నారు. పట్టణంలో గుణిగుంట్ల, సుండుపల్లె, రహదారి మార్గాలలో రహదారి విస్తరణ పనులు జరగడం గొప్పవిషయమన్నారు.అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శిరీష రాయచోటి అభివృద్ధి గురించి ప్రసంగించారు. అంతకుమునపే వైఎస్ఆర్ మున్సిపల్ సభా భవన ప్రారంభానికి విచ్చేసిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లకు మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు, కమీషనర్ గంగాప్రసాద్ ల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. గజమాలలు, దుస్సాలువలతో సత్కరించారు. స్వాగత రంగవల్లులు చూడముచ్చటగా ఉన్నాయి.

## బీటెక్ రవి అరెస్టు దారుణం : వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అరెస్టుపై సహేతుకం కాదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజల రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, పది నెలల కిందట రవి పై నమోదైన కేసులో ఇప్పుడు అరెస్టు చేయడం దారుణమని, నాడు పోలీసులపై దాడి చేశారని కేసు నమోదు చేసిన పోలీసులు ఇన్ని రోజులు కేసును పట్టించుకోకుండా ఎలా ఉన్నారని ఆయన ప్రశ్నించారు? కేసు నమోదైన నాటి నుంచి ఇప్పటి వరకు రవి ప్రజల్లోనే ఉన్నారని, ఎక్కడ తలదాచుకోలేదని, ఎప్పుడు పిలిచినా పోలీసుల ముందు హాజరయ్యే వ్యక్తిని అరెస్టు చేసి కేసులు బనాయించడం అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, వెంకట కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** నవరత్నాల సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామంలో నిర్వహించారు కార్యక్రమంలో శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలతో జగనన్న ప్రభుత్వం అందించిన పథకాల గురించి అభివృద్ధి మరియు ఏ పథకం ద్వారా ఎంత లబ్ది చేకురింది క్లుప్తంగా వివరించి 3 రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రొద్దుటూరు మండల పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఓబయ్య యాదవ్, నాటక అకాడమీ డైరెక్టర్ బందారు సూర్యనారాయణ, వైసీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి గారు ద్వారకా నగర్ వెంకటేశ్వర రెడ్డి, మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు గృహసారథులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం మండలంలో రూ.4.84 కోట్లతో ఉపాధి హామీ పనులు చేపట్టినట్లు డ్వామా అడిషనల్ పీడీ నాగరత్నమ్మ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని బీసీ బాలుర వసతి గృహం ఆవరణంలో బుధవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ జరిగింది. అనంతరం ఉపాధి ఏపీఓ నరసింహులు మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులకు రూ.4.84 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రూ.10,400 రికవరి చేశామన్నారు. మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 4వేలు రికవరి చేశామని తెలియజేశారు. ఏపీడీ జుబేదా, జిల్లా విజిలెన్స్ అధికారి వెంకటనారాయణ, అసిస్టెంటు విజిలెన్స్ అధికారి యోగాంజనేయరెడ్డి, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్, అంబర్స్మెన్ సాంబశివారెడ్డి, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి లక్ష్మినారాయణ, ఎంపీడీఓ జవహర్ బాబు, ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్, ఉపాధి ఏపిఓ శివశంకర్ రెడ్డి, ఇంజనీరింగ్ కన్సల్టెంటు వేణుగోపాల్, పిఆర్ ఏఈలు సుబ్రమణ్యం, సుధాకర్, హౌసింగ్ ఇన్చార్జి ఏఈ చెన్నయ్య, గ్రామ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలు ప్రజల్లోకి తీసుకో వెళతామనే కేసులు

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్యజిల్లా గుఱ్ఱం కొండ వైకాపా నాయకుల భూ ఆక్ర మణలు,అక్రమ ఇసుక రవాణా,ఏరులై పారుతున్న కల్తీ మద్యం లాంటి అసాంఘీక కార్య కలాపాలు ప్రజల్లోకి తీసుకో వెళుతున్నందుకే టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమకేసులు నమోదు చేసి అత్యు త్సాహం ప్రదర్శి స్తున్నారని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియో జకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.ఆయన గుఱ్ఱం కొండ మండలంలోని మధు కల్యాణ మండపంలో టీడీపీ శ్రేణులు, మండల అధ్యక్షులు,అనుబంధ సంఘాలు గ్రామ అధ్యక్షులు, క్లస్టర్లు,యూనిట్ ఇంఛార్జ్లు, భూత్ కన్వీనర్లు,భూత్ ఏజంట్లతో సమావేశం అయ్యారు. ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు,ఎస్సి లు, ఎస్టీలు బలహీనులపై దాడులు వైకాపా నాయకుల దౌర్జన్యాలు పెరుగు తున్నాయని ప్రశ్నించే వారిని అణగ దొక్కుతున్నారని అన్నారు. వైకాపా నాయకులు ఒడిపోతారనే భయంతోనే డబల్ ఎంట్రీలు చేశారని వెంటనే తొలగించాలని కోరారు లేదంటే సంబంధి తఅధికారులదృష్టికి తీసుకోపోతామని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఇసుక కార్మికులకు అందని ద్రాక్షలా మారిందని లక్షల కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పుస్తకం ఒక మంచి నేస్తం



**వేముల మేజర్ న్యూస్:** పుస్తకం ఒక మంచి నేస్తం అని వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ అన్నారు.వేముల మండలం లోని స్థానిక వేముల శాఖ గ్రంథాలయం లో నిర్వహించు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి పుస్తక ప్రదర్శనను వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ రిబ్బన్ కట్ చేసి బుదవారం ఉదయం ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి నేస్తం లాంటిదని ప్రతి ఒక్కరూ మంచి పుస్తకాలను చదవడం వలన మంచి నడవడిక మంచి అలవాట్లు, ఆలవడుతాయని అలాగే పుస్తకాలు స్నేహితుని మాదిరి తోడుగా ఉంటాయని పేర్కొన్నారు. మా కాలం లో చిన్నప్పుడు దాదాపు ఐదారు కిలోమీటర్లు నడిచి వచ్చి చదువుకున్నామని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని అందరికీ పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని ,కావున మీరు కూడా బాగా చదివి ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త గంగులయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు మండి మా పీ రా ,పాఠకులు శ్రీనివాసులు, రామాంజనేయులు, వెంకట శివ, కొండారెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 2వ రోజు పుస్తక ప్రదర్శన ప్రారంభం



## జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పి. వేణుగోపాల్ రెడ్డి..

**వల్లూరు మేజర్ న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని మేథోశక్తిని పెంపొందించే లోగిళ్లు అని పిల్లలను గ్రంథాలయాలకు వెళ్ళేలా ప్రోత్సహించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు పి. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం పుస్తక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ విజ్ఞాన బాండాగారాలైన గ్రంథాలయాలను ఈ తరం విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ మేథోశక్తిని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర సమర యోధులు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు తెలియజేసే పుస్తకాలతో పాటు వారి చిత్ర పటాలను కూడా ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. వారి జీవిత గాథలు నేటి తరానికి ఆదర్శనీయం అన్నారు. చెస్ మరియు వ్యాసరచన పోటిలలో ఉత్సాహంగా పాల్గొన్న వివిధ స్కూల్ విద్యార్థులు56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మునిసిపల్ మెయిన్ స్కూల్ నందు విద్యార్థులకు వ్యాసరచన, చెస్ పోటీలను నిర్వహించడం జరిగినది. ఇంటర్,డిగ్రీ విద్యార్థులకు"ఆధునికయుగంలో డిజిటల్ గ్రంథాలయాల పాత్ర "అనే అంశం ,8,9 మరియు 10వ తరగతి విద్యార్థులకు మానవతా విలువలు -మన బాధ్యత 6,7 తరగతుల విద్యార్థులకు నేను చదివిన మంచి కథ అనే అంశముల మీద వ్యాసరచన పోటీల కోసం కడప నగరంలోని సుమారు 20 ప్రభుత్వ ,ప్రవేట్ స్కూల్స్ నుండి 250 మంది విద్యార్థులుఇంటర్ డిగ్రీ కాలేజీ నుండి సుమారుగా 55 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది. అనీస్ దర్బారీ చెస్ అకాడమీ సౌజన్యంతో గ్రంథాలయాలవారోత్సవాలసందర్భంగా నిర్వహించిన చదరంగం పోటీలకు కడప పట్టణంలోని ప్రభుత్వ, ప్రవేట్ స్కూల్స్ నుండి జూనియర్స్ విభాగం నుండి 84 మంది ,సీనియర్స్ నుండి 80 మంది పాల్గొనడము జరిగినది, ఈ కార్యక్రమంలో 25 వ వార్డ్ కార్పొ రేటర్ శ్రీ కె.సూర్యనారాయణ రావు,గ్రంథాలయసంస్థడిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డిజిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్. అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం, సురేష్, నవాబ్, జేమ్స్, ఉద్యోగులు శ్రీనివాసులు సుబ్బమ్మ, రాంప్రతాప్, పాఠకులు, వివిధ కళాశాలలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..






**కడప మేజర్ న్యూస్ :** శ్రీనివాస రెడ్డి ,మాధవి అధ్వర్యంలో జాకీర్ హుస్సేన్ ,యువత , దాదాపూ 100 కుటుంబాలు భారీ ఎతున పార్టీ లోకి చేరినారు.వారికి కండువా వేసి పార్టీ లోకి అహవనించిన టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి మరియు కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి ,హరిప్రసాద్ జగన్ ప్రభుత్వం లో పేద ప్రజలకు తీరని అన్యాయం జరిగింది.పెరిగిన నిత్యావసర వస్తువలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్తున్నరు.స్థానిక ఎమ్మెల్య కడప నగర పరిస్థితి నీ గలికివొదలేసాడు.రోడ్లు,కాలువలు, డ్రైనేజ్,స్ట్రీట్ లైట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్తున్నరు...చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్టం బాగుటుంది.ఈ కార్యక్రమంలో జిలానీ బాషా, జమీల్,సుబ్బారెడ్డి, రెడ్డెప్పా,శివ రెడ్డి ,సుబ్బారాయుడు,రవి,పలంపల్లే చంద్ర.. నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు

# పేదలు ఆర్థికంగా ఎదగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ రావాలి

## సంక్షేమ సారధికి అండగా నిలుద్దాం - మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్న్యూస్ :** పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలి అంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి రావాలి అని, సంక్షేమ సారధికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందుల మునిసి పాలిటీ పరిధిలో ఉన్న బాకరాపురం సచివాలయం నందు "ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , ఛైర్మెన్ డా.వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ రుక్మిణీ,వైస్ చైర్మన్ హాఫీజ్ , రసూల్ , లిడ్ క్యాప్ డైరక్టర్ రాజేశ్వరి, జేసి యస్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి వార్డ్ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి,గండి రాము, పురుషోత్తం,విజయ్ నాయుడు, కోడి రమణ, ఖాదర్ భాష, పద్మనాభ రెడ్డి , రవి, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి సచివాలయం కన్వినర్ లు , గృహ సారథులు సచివాలయ ఆధ్వర్యంలో కొనసా గాయిఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా వైయస్ మనోహర్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించారని, రాబోవు ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, ప్రజలకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మంచి జరిగి ఉంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రిగా నిలబెడితే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు పరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ, పురుషోత్తం డేనియల్, శ్రీరాములు ఇతర వైకాపా నాయకులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు డ్వాక్రా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బాలోత్సవ్ పోటీలలో రెడ్డికొట్టాల విద్యార్థుల ప్రతిభ

**కాశినాయన,మేజర్న్యూస్ :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో బాలోత్సవ్ కమిటీ నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో కాశినాయన మండలం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. ఈనెల 11న కడపలోని ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో బాలోత్సవ్ కమిటీ కన్వీనర్లు లక్ష్మీ రాజా, రాజశేఖర్ రాహుల్లఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న 874 మందిలో రెడ్డి కొట్టాల విద్యార్థిని జి.వహీదా చక్కటి ప్రతిభ కనబరచి ప్రత్యేక బహుమతిగా ప్రశంసా పత్రము, మెమెంటో, కొన్ని పుస్తకాలను బహుమతిగా పొందింది. అలాగే నిఖిత,భార్గవి అను విద్యార్థులు సైతం నిర్వాహకుల ప్రశంసలు పొంది ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ విద్యార్థినులకు సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత పరిమళజ్యోతిగైడ్ టీచరుగా వ్యవహరించి వారిని కడపకు తీసుకువెళ్లి చిత్రలేఖనం పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇచ్చారు. పరిమళ జ్యోతి ప్రోత్సా హంతోనే జిల్లాస్థాయి బహుమతినిసర్వశిక్షాఅభి యాన్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఐదో తరగతి విద్యార్థిని జి.వహీదా అందుకున్నట్లు హెచ్.ఎం రవీంద్రబాబు తెలిపారు. జిల్లాస్థాయిలో తమ పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనపరిచి బహుమతిని అందుకోవడం పై రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ ఉపాధ్యాయులు జ్యోతి మహేష్ కుమార్, వాకా చంద్రశేఖర్, విజయ లక్ష్మి,సురేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు తమ పిల్లలకు చక్కగా బోధిస్తూ తగినశిక్షణఇవ్వడంవలననేజిల్లాస్థాయిలో రాణించారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డీ.ఈ.వో నాగముని రెడ్డి,ఎస్.వి. ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వీర సుదర్శన్ రెడ్డి, బాలోత్సవ్ కమిటీ సభ్యులు దేవదత్తం, మహేష్, వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్, పరిమళ జ్యోతి పాల్గొన్నారు.



# ప్రజలు బాగుండాలంటే జగనే మళ్ళీ రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా

**వీరబల్లి మేజర్న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్ళీ జగనే ముఖ్యమంత్రి కావాలని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి అన్నారు.వీరబల్లి మండలం మట్లి గ్రామంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో శాసనసభ్యులు మేడా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుల మత వర్గ ప్రాంత పార్టీలకు అతీతంగా సమాజంలోని పేద ప్రజలందరూ బాగుపడేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.మట్లి సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల అభివృద్ధిని సూచించే పలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం వైసిపీ జెండాను స్థానక నేతలతో కలిసి ఎగురవేశారు.ఈ సందర్బంగా మట్లి గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా 25.62 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని శాసనసభ్యులు మేడా తెలిపారు. వీరబల్లి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి,జడ్పీటీసీ శివరామ్ గౌడ్,వీరబల్లి మండల వైసీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి,విఆర్రెడ్డి,జెసిఎస్మండల కన్వీనర్ నరేష్ స్వామి ,అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు,సొసైటీ ప్రెసిడెంట్లు అన్ని గ్రామాల వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# చిట్వేలిలో సహకార సంఘవారోత్సవాలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సహకార పరపతి సంఘాలు ఏర్పడి దాదాపు 75 సంవత్సరాలు కావస్తుందన సహకార వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సహకార సంఘ చైర్మన్ ప్రదీప్ కుమార్ రెడ్డితెలియజేశారు వ్యవసాయదారులకు చిన్న సన్నకారు రైతులకు అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తూ దీర్ఘకాలిక మధ్య కాలిక రుణాలను మంజూరు చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ నేడు అనేక ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలుస్తున్న సహకార బ్యాంకు మరియు సహకార సంఘాల వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆక్సిడెంట్ బ్యాంకు మేనేజర్ నరసింహులు ఫీల్డ్ సూపర్వైజర్ విష్ణు సీఈవో లింగం నాగభూషణం సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

**బద్వేల్ రూరల్ మేజర్న్యూస్** : బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయం సంచాలకులు రవీంద్రనాథ్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల దగ్గర ఉన్న టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్ ను పరిశీలించారు. వివిధ రకాల టైటిల్స్ ను, వాటి పేర్లను, ఆయా క్లాసులలోని మొత్తం పుస్తకాల సంఖ్యను ఆయా విద్యార్థులను అడిగి సమాచారాన్ని రాబట్టారు. ఎన్సీఈఆర్టీకి మరియు ఎస్సీఈఆర్టీకి తేడాని అడిగి వారికి ఎన్సీఈఆర్టీ పుస్తకాల యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి తో ఫోన్లో మాట్లాడి పుస్తకాల డిస్ట్రిబ్యూషన్ పై వివరణ తీసుకున్నారు. ఇంత పెద్ద పాఠశాలలోహెడ్మాస్టర్యొక్కబాధ్యతనుగుర్తుచేస్తూఅనునిత్యం తన పర్యవేక్షణను కొనసాగించాలన్నారు. చిన్నచిన్న అసౌకర్యాలను అధిగమించాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష పథక సీఎమ్ఓ కొండా దశరథ రామిరెడ్డి, జిల్లా ప్రభుత్వ బుక్స్ డిపో మేనేజర్ రామాంజనాదేవి, డేవిడ్, ఎంఈఓ ప్రమీలా దేవి, ఇంచార్జ్ హెచ్ఎం కరిముల్లా, ఉపాధ్యాయులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, పెసల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డినే కావాలి

## యువనేత నరేన్ రామంజుల రెడ్డి




**చెన్నూరు మేజర్‌న్యూస్:** సంక్షేమం,అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని సీ కే దీన్నె జడ్పిటిసి నరేన్ రామంజుల రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినవై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు.కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శివాలపల్లి పంచాయతీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచి 2023 వరకూ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలను వివరించారు .ఈ సందర్భంగా నరేన్ రెడ్డి మాట్లా డుతూ మాయ,మోసం, దగా,పచ్చి అబద్ధాలకు మారుపేరైన చంద్రబాబును జనం విశ్వసించడం లేదన్నారు. నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గ్రామంలో జరిగిన అభివద్ధి సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డు ద్వారా తెలియచేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికె సాధ్యమన్నారు.పథకాల అమల్లో నూరు శాతం పారదర్శకత పాటిస్తున్నామని, ఓట్ల కోసం కాకుండా అభివృద్ధి కోసం పథకాలు అందిస్తున్నామని.మహిళా సాధికారత ఒక్క జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. కావున మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే అందరికి సంక్షేమం అమలు చేయగలమన్నారు.అనంతరం వైసీపీ నాయకులతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నరేన్ రెడ్డి అభిమానులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఆర్ వి ఎస్ ఆర్,ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్ఆర్‌చిన్నా, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,ఉప సర్పంచ్ రామ సుబ్బారెడ్డి,సచివాలయ కన్వీనర్ ఆర్ సి కొండారెడ్డి, పుల్లయ్య యాదవ్,వైసీపీ నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి,దిలీప్ రెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్లు తుంగా చంద్రా యాదవ్,సొంట్టం నారాయణ రెడ్డి,రజక కమిటీ మెంబెర్ పిచ్చయ్య,అధికారులు ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ,ఈఓపిఆర్డీ సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శిలు వాసు,శివ కుమార్ రెడ్డి,సచివాలయ సిబ్బంది,గృహ సారథులు, వాలంటీర్లు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశుసంపద సంరక్షణకు లయన్స్ క్లబ్ ఆధిక ప్రాధాన్యత

## – అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రామీణ రైతుల ఆర్థిక అవసరాలు తీర్చుతున్న పాడి ఆవులు సంరక్షణ, వాటి ఆరోగ్యం,పాడి రైతుల సంక్షేమం కోసం మదనపల్లె లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు.బుధవారం మదనపల్లె మండలం, పొన్నూటిపాలెం గ్రామపంచాయతీ,రామిరెడ్డి గారి పల్లి నందు మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం జరిగింది.ఈ క్యాంపులో మొత్తం 113 రైతులు లబ్ధి పొందారు.160 ఆవులు ,220 గొర్రెలు,మేకలకు వైద్య సేవలు అందించి,ఉచితంగా మందులు పంపిణి చేశారు.ఈ శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ ఏరియా వెటర్నరీ హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రోహిణి,డాక్టర్ ప్రసాద్ రెడ్డి,లయన్ డాక్టర్ హసన్ సాహెబ్,గోపాల మిత్రలు , ఇంటస్ ,నియో స్పార్క్ ఫార్మా నుండి డిపార్ట్‌మెంట్ సిబ్బంది మరియు ప్రతినిధులు పాల్గొని సేవలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ గ్రామీణ పాడి రైతుల ఆర్థిక పరిస్థితులను, అవసరాలు,ఆవుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, పాల దిగు బడులనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతులకు అండగా ఉండటం కోసం ఉచిత పశు వైద్య శిబిరాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.గతంలోను ఇలాంటి శిబిరాలకు రైతులు నుండి అనూహ్య స్పందన రావడంతో వీటిని మరిన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి ముందుకురావడంజరిగిందని చెప్పారు. ముమ్ముందు రైతాంగానికి మద్దతుగా మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు.దేశానికి రైతే వెన్నెముకని, రైతుఇంట్లోసంతోషం ఉన్నప్పుడే సమాజం బాగుంటుందన్నారు.ఈకార్యక్రమంలోలయన్స్ క్లబ్ సభ్యులు,పశు వైద్య సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో హ్యాక్ ఏ బాట్ కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బుధవారం (యూఐపాత్) అను అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీతో కలిసి హ్యాక్ ఏ బాట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ (ఆర్పీఏ)లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక ప్రత్యేకమైన ఉత్తేజకరమైన అవకాశమని,ఈ హ్యాకథాన్ లో సుమారు 500 మంది వివిధ బ్రాంచ్ లకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నట్లు ఆయన అన్నారు.ఇందుకుగాను యూఐపాత్ కంపెనీ వారు అంతర్జాతీయ స్థాయిలో తమ కళాశాలను టాప్ 10లో ఛాంపియన్‌లలో ఒకరిగా గుర్తించిందని, ఇందుకుగాను కళాశాలకు జ్ఞాపికను అందజేసినట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి.టెక్ చివరి సంవత్సరము సైబర్ సెక్యూరిటీ చదువుతున్న మహమ్మద్ మతీన్ స్టూడెంట్ డెవలపర్ ఛాంపియన్‌గా వ్యవహరించాడన్నారు.ఈ హ్యాకథాన్ ఇంతటి ఘనత సాధించడానికి దోహదపడిన సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ సెల్ యూ. విజయ లక్ష్మి,సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి,కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

# పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోండి

## – విశ్రాంత డిప్యూటీ డిఎంహెచ్ఓ మార్కా రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు గ్రంధాల యానికి వెళ్లి అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత పౌరులుగా రానించాలని విశ్రాంత డిప్యూటీ డి.ఎం.హెచ్ఓడాక్టర్ మార్కా రెడ్డి, గ్రంధాలయ అధికారి ఆఫ్రిది, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పిలుపునిచ్చారు. గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పోరుమామిళ్లలోని ఓ. ఎల్. ఎఫ్. బాలికల ఉన్నత పాఠశాల మరియు రెడ్డి కొట్టాల ప్రాథమికొన్నత పాఠశాలలో బుధవారం గ్రంధాలయ వారోత్సవాలపై వారు అవగాహనా కల్పించి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా గ్రంధాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుండి 20 వ తేది వరకు నిర్వహిస్తుందన్నారు. ఈ వారోత్సవాల సందర్బంగా విద్యార్థులకు వ్యాసరచన, ఎలక్టుషన్, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించి బహు మతులు అందజేసామన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంధాలయానికి వచ్చి మహానుభావుల జీవిత చరిత్రలు,జాతీయ నాయకులు, పోటీ పరీక్షల పుస్తకాలు, కథల పుస్తకాలు చదవాల న్నారు. పాఠశాలలో అందు బాటులో లేని పుస్త కాలు గ్రంధాలయములో విద్యార్థులకు అందు బాటులో ఉంచామన్నారు. గాంధీ, నెహ్రు, అంబేద్కర్, వంటి మహానుభావులు పుస్తక పఠనం తోనే గొప్ప వారయ్యారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిస్టర్ విజయరాణి, రవీంద్ర బాబు, జ్యోతి మహేష్ కుమార్, బాబు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు - విజ్ఞాన భాండాగారాలు



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల గ్రంథాలయాలు సమస్త విజ్ఞాన భాండాగారాలని ఉపాధ్యాయులు వెల్లడించారు. పులివెందుల పట్టణ పరిధిలోని గ్రంథాలయంలో బుధవారం లైబ్రేరియన్ కిరణ్ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తొలి రోజు అహెూ బిలాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయన్నారు. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వెళ్లడం అలవర్చుకోవడం వల్ల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సెలవు దినాలు లేదా తీరిక దొరికిన సమయంలో గ్రంథాలయకు వెళ్లడం ఎంతో శ్రేయస్కరమన్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయాలకు సమకూరుస్తుందన్నారు. ఎన్నో ప్రయోజనాలు కల్పించనున్న గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తొలి రోజు పుస్తక పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత కుమారి, పద్మా లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 56వ గ్రంథాలయ వారోత్సవాలులో పుస్తక ప్రదర్శన



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో స్థానిక గ్రంథా లయ శాఖ నందు గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసులు ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పీ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలు 40 మంది పాల్గొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.ఈకార్యక్రమానికిసిరామయ్య , రిటైర్డ్ సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొన్నారు.



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దవటం గ్రథాలయంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనను నిర్వహించామని గ్రంథాలయ ఆధికారిణి లక్ష్మినారాయణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం వారోత్సవాల్లో రెండవ రోజు సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు పుస్తక ప్రదరన్శనకు విచ్చేశారన్నారు.ప్రతివిద్యార్థి గ్రంథాలయకు వచ్చి పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి బంగారు ఆభరణం బహూకరణ



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలపల్లె వద్ద వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలోని శ్రీ కాశీ విశాలాక్షి అమ్మ వార్లకు దాత ఇందిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి,సరస్వతిదంపతులు సుమారు లక్ష 36 వేల రూపాయలు విలువచేసే బంగారు ఆభరణాన్ని ఆలయ చైర్మన్ గొర్రెపాటి శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు లక్ష్మయ్య స్వామికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు.

# ఎన్.మునిగోపాల కృష్ణ సేవలకు దక్కిన అరుదైన గౌరవం



– డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రదానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్‌అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,మదనపల్లి యూనిట్ అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ ఏపిజె అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందు కొన్నారు. హైదరాబాద్ కు చెందిన అభిలాష హెల్పి ంగ్ హాండ్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో తిరుపతి ఆఫీసర్స్ క్లబ్ నందు బుధవారం జరిగిన ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతి మహెూత్సవంలో భాగంగా ఏపిజె అబ్దుల్ కలాంలైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డును అందుకోవడం జరిగింది. ముఖ్యంగా విశ్రాంత జీవితంలోను సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అయనఅవిశ్రాంత కృషికి,చేస్తున్నసేవలను గుర్తించి ఏపిజె అబ్దుల్ కలాం లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును హెల్పి ంగ్ హాండ్స్ ఆర్గనైజషన్ అందించి గౌరవించడం జరిగింది.లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకొన్న ఎన్.ముని గోపాల కృష్ణను ఆయన సతీమణి విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి, ది టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు,ప్రముఖ నవల రచయత టీయస్‌ఏ కృష్ణ మూర్తితో పాటు పలువురు సీనియర్ సిటీజన్స్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ,ఇది తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు.తనకు అవార్డు ప్రధానం చేసిన హెల్పింగ్ హాండ్స్ ఆర్గనై జషన్ వ్యవస్థాపకులు సరోజనమ్మకు మరియు ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లిం మైనారిటీ మనోభావాలను గౌరవిస్తా



**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని ప్రముఖ ప్రసిద్ధి చెందిన యాకూబ్ సాబ్ మసీదుకు సంబంధించిన గోడను కూల్చివేత కార్యక్రమంలో భాగంగా కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు మరియు అఖిల పక్షం నేతలు మరియు కడప నగర కమిషనర్ సాయి ప్రవీణ్ చందు అందరూ కలిసి ఈరోజు ఈ మసీదు యొక్క ప్రాంగణంను అంతా పరిశీలించడం జరిగింది పరిశీలించిన అనంతరం ముస్లిం మైనార్టీ లా మనోభావాలు దెబ్బతినకుండా గౌరవిస్తూ సరైన న్యాయం చేస్తామని చెప్పి కడప కమిషనర్ సాయి ప్రవీణ్ చందు హామీ ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో వి ఎస్ నిసార్, సలావుద్దీన్, సత్తార్, నజీర్ అహ్మద్ , నాజర్ అలీ, ఫరూక్ ,సయ్యద్ రెహమాన్, ఇమ్రాన్, ముస్లిం మత పెద్దలు మరియు మైనార్టీ నేతలు భారీ సంఖ్యలో పాల్గొని చర్చించడం జరిగింది.

## చదువుల బాబుకు ఆత్మీయ అభినందన సత్కారం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** చదువుల బాబు చిన్నప్పటి నుండి నిరంతరం సాగించిన కృషి ఫలితంగానే కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించిం దని,ప్రతి ఒక్కరూ చిన్నప్పటి నుండే ప్రముఖులను ఆదర్శంగా తీసుకుని లక్ష్యాన్ని నిర్దేశించుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికిఎదగాలనిగ్రంథాలయసంస్థచైర్‌పర్సన్‌ఉషారాణి తెలిపారు .స్థానిక పట్టణంలోని ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు ను ఘన ంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఉషారాణి విద్యార్థినీ విద్యార్థులకు దిశా నిర్దేశంచేశారు.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉషారాణి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయాల డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి,కడప గ్రంథాలయాధికారి అమీరుద్దీన్, స్థానిక శాఖా గ్రంథాలయాధికారిణి తిరుపతమ్మ.చంద్రశేఖర్,కొండయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజంపేట రైల్వే స్టేషన్ పునరుద్ధరణ జరిగి 157 సంవత్సరాలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజక వర్గంలో15.వ తేదీన రాజంపేట పార్లమె ంటు కేంద్రం లోని రాజంపేట రైల్వేస్టేషన్ పుట్టి 157 సంవత్సరాలు (15.11. 1866) అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన రాజంపేట రైల్వే స్టేషన్ పుట్టినరోజు ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథి గా :గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ మరియు చిత్తూరు జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, హాజరై కేక్ కట్ చేసి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంపి మి ధున్‌రెడ్డి రైల్వే స్టాపింగ్‌ల గురించి కరోనా కు ముందు నిలిపివేసిన ట్రైన్‌లు అన్నీ కూడా రాజంపేట రైల్వేస్టేషన్ లో హరిప్రియ మరియు చెన్నై సెంట్రల్ మెయిల్ మరియు సూపర్ ఫాస్ట్ ట్రైన్‌లు అన్నిటినీ మునుపు ఏవైతే ఆపుతున్నారు ఆ బండ్లు అన్నిటిని రాజంపేట స్టేషన్‌కు స్టాపింగ్ ఇవ్వాలని అనేక మార్లు సెంట్రల్ రైల్వే బోర్డ్ దృష్టి కి తీసుకెళ్లి వారికి విన్నవించడం జరిగినది, ఇక్కడపడుతున్న ప్రజలు విధ్యార్థులు, రైతులు, కార్మికులు అనేక రకములుగా అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళాలంటే పడుతున్న ఇబ్బం దులు చెప్పలేనివి. గతములో ఈ ప్రాం తములోఈట్రైన్‌అన్నీకూడా స్టాపేజు లు వుండేవి... ఈ స్టాపేజులు మళ్ళీ పునరుద్దరిం చాలని అంతేగా కుండా రాజంపేట రైల్వేస్టేషన్ అభివృద్ధి చెంద డానికి అమృత్ భారత్ మహెూత్సవ్ ద్వారా కృషి ద్వారా అభివృద్ధి చెందుతుం దని, ఎక్సవేటర్లు కూడా వస్తాయని, వృద్ధులు, వికలాంగులకు సౌకర్యవం తముగా వుంటుందని మాట్లాడారు. అంతేగాక కోచ్ ఇండికేటర్స్ డిస్ప్లే బోర్డులు కూడా ఇవ్వాలని కోరారు, గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ మరియు చిత్తూరు జిల్లా జే సియస్ కో ఆర్డినేటర్ తళ్లెం భరత్ కుమార్ రెడ్డి. మాట్లాడారు ఈ కార్యక్రమం లో రైల్వే ఏ.ఆర్.ఎ సీప్ కమర్షియల్ ఇన్స్పెక్టర్.జనార్ధన్, ఏ డి ఈ ఎన్ అహ్మదుల్లా ఎల్ ఓ డబ్లు రమణారావు ,ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ త్రివేణి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జయేంద్ర కుమార్, ఎస్ ఎన్ ఆర్ సిన్హా, తదితర రైల్వే అధికారులు, రైల్వే సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలతో సంపూర్ణ పరిజ్ఞానం

– మదనపల్లె ఆర్డీఓ ఎం.ఎస్.మురళి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలతో సంపూర్ణ పరిజ్ఞానం లభిస్తుందని మదనపల్లె ఆర్డీఓ ఎం.ఎస్.మురళి పేర్కొన్నారు.56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన బుధవారం శాఖ గ్రంథాలయం మదనపల్లె నందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నైనారు మధుబాల ఆదేశాలు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ ఉత్తర్వుల మేరకు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీఓ ఎం.ఎస్.మురళి విచ్చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రంధాల యాల ప్రాధా న్యతనువిద్యార్థులుగుర్తించాలని,మానవ విలువలపై అవగాహన పెంచుకోవాలని, కాలాన్ని వృధా చేసుకోకుండా సద్వినియో గం చేసుకో వాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకొని మంచి పౌరులుగా ఎదిగి తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని, సమా జానికి సేవ చేయాలని సూచించారు.గ్రంథాలయ వారోత్స వాలుచక్కగానిర్వహిస్తున్నారనిగ్రంథాలయ అధికా రిణి ఆర్.వసంత కుమారిని ప్రశంసిం చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి,బాపూజీ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యా యులు,విద్యార్థినీ,విద్యార్థులు మునిరత్నం, యు గంధరాచారి,ఆర్.బి.కె చైర్మన్ కత్తి రాజు,విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డప్ప పాఠకులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే విజ్ఞానం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెంపొందుతుందని చెన్నూరు మండల గ్రంథాలయ నిర్వాహకులు కే. హరికృష్ణ అన్నారు.56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్క రించుకొని గ్రంథాలయ నిర్వాహకులు కే .హరికృష్ణ "పుస్తక ప్రదర్శన"ను నిర్వహించారు.గ్రంథాలయ పాఠకులు,విశ్రాంత ఉద్యోగులు,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించారు. గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్లము,ఉర్దూ,హిందీ ఇతరభాషలలో కలిపి మొత్తం 11214 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పుస్తక ప్రదర్శన యందు బాల సాహిత్యం,కథల పుస్తకములు,దేశ నాయకుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకములు,నవలలు,హిందీ ,ఆంగ్ల పుస్తకములు, నిఘంటువులు,భగవద్గీత, భారతరామాయణ, భాగవ తము తదితర ఆధ్యాత్మిక పుస్తకములు ,వంటలు, జోక్స్,కంప్యూటర్ పుస్తక ములు,ప్రదర్శనలో ఉంచడమైనది.అంతేకాక విద్యార్థులకు ఉపయోగపడే కాంపిటీటివ్ పుస్తకములు ఉంచడమైనది.గ్రంథాలయ నిర్వాహకులు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు . పుస్తక పఠనం వల్ల మేధస్సు పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 26న జరిగే సభను విజయవంతం చేద్దాం

కడప జిల్లా రజక ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు చెన్నూరు శ్రీనివాసులు



**వల్లూరు మేజర్‌న్యూస్ :** గుంటూరు లోని నాగార్జున యూనివర్సిటీ సమీపంలో ఈ నెల 26 జరిగే రజక ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కడప జిల్లా రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు చెన్నూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వల్లూరు రజక కాలనీ నందు గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక జాతి కోసం రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు చేస్తున్న కృషి తమవంతు మీరందరూసభకుహాజరుకావాలనికోరారు.రజక సోదరులందరూ మహాసభకు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక ఉద్యోగ సంఘం నాయకులు సురేంద్ర , వేణు మాయల్, వల్లూరు రజక నాయకులు రవి , చెన్రాయుడు , శ్రీను, చిన్నప్ప ,వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ ,హరి ,రాము తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీదేవికి మకర తోరణం

వెంకట రామ సుబ్బారెడ్డి వరలక్ష్మి

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల భ్రమరాంబ శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం నొ సం వెంకట రామ సుబ్బారెడ్డి వరలక్ష్మి దంపతులు శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయంలో వెలసిన పార్వతీదేవి కి మకర తోరణాన్ని సమర్పించినారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వీరికి ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర స్వామి శివ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించి అమ్మవారి ఆశీస్సులు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గుడి ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుదీ కర్ రెడ్డి, పాలక మండలి సభ్యుడు పొట్టిపాటి మాధవాచారి, ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు



## జాకీర్ సొంత పార్టీలోకి రావడం సంతోషంగా ఉంది

శ్రీనివాస్ రెడ్డి మాధవరెడ్డి..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని 46వ డివిజన్లో టిడిపి నాయకులు పరిపాలనలో జాకీర్ హుస్సేన్ మళ్లీ సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి టిడిపి ఇన్చార్జి మాధవి రెడ్డి లు అన్నారు. బుధవారం నగరంలోని 46వ డివిజన్లో ఏర్పాటుచేసిన వారికి ధన్యవాదాలు పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరడం కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్నా ఇప్పుడు అధికారం లోకి వస్తే మరెన్నో అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అభివృద్ధి సూన్యమని పేద ప్రజలకు ఎన్నో బారాలను మోపి పేదలను మరింత పేదలుగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే వచ్చిందన్నారు చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రతి కుటు ౦బానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు అందించి నట్లు తెలిపారు అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు గతంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ద్వాక్రా తీసు కొచ్చి ప్రతి మహిళను లక్ష అధికారి నీ చేసిన ఘనత చంద్రబాబుది అని కొనియాడారు ఇలాంటి పథకాలు మరెన్నో ప్రజలకు అందించినట్లు తెలిపారు 46వ డివిజన్ లో ఉన్న అభివృద్ధి పనులు ఉన్నాయని తెలిపారు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ డివిజన్ అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి గుంటి నాగేంద్ర, హరి ప్రసాదు,జిలాని, కృష్ణారెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, జమీల్,రవి,సుబ్బారెడ్డి, ఖాజా పీర్, యూనస్, భార్గవ్, రామచంద్రారెడ్డి టిడిపి ఆరో డివిజన్ ఇంచార్జ్ మహిళా నాయకురాలు వరద పార్వతిలక్ష్మి, టిడిపి కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## రాష్ట్రవ్యాప్తంగా 100 స్కూల్ బ్యాండ్లు క్రీడా పోటీలు ఏర్పాటు చేయాలి : సర్వ శిక్ష అభియాన్ డైరెక్టర్ శ్రీనివాస్



**పుల్లంపేట మేజర్ న్యూస్:** వ్యాయామ ఉపాధ్యాయులు 100 స్కూల్ బ్యాండ్ క్రీడా పోటీలను ఏర్పాటు చేయడానికి అహర్నిశలు కృషి చేయాలని సర్వ శిక్ష అభియాన్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు ఆయన బుధవారం పుల్లంపేట మండలంలో బ్యాండు పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాయామ విద్య చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి వ్యాయామం విద్యను అభ్యసించాలన్నారు నాడు నేడు కార్యక్రమంలో భాగంగా 1500 స్కూల్స్ ను అభివృద్ధి చేశామని రెండవ విడుతలో 18వేల స్కూల్స్ ను అభివృద్ధి జరుగుతున్నాయని ఆయన అన్నారు . వ్యాయామ విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అందులో భాగంగానే 21 జిల్లాలలో కమిటీ ప్రతిపాదించిన వారికి స్పోర్ట్స్ క్వాలిటీ కిడ్స్ ను పంపిణీ చేశామని మరో ఐదు జిల్లాలలో త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. వ్యాయామ విద్య అనేక అనేక కారణాల వల్ల వెనుకబడి ఉండడంతో ప్రభుత్వం గుర్తించి యుద్ధ ప్రాతిపదికన వ్యాయామ ఉపాధ్యాయుల కోసం స్కూల్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా నెలకు ఒకసారి వ్యాయామ ఉపాధ్యాయులు కూర్చుని అత్యుత్తమ ప్రాక్టీస్ కోసం చర్చించాలని, రాష్ట్రంలో పిల్లల కోసం ఎక్కడి నుండి మంచి అవకాశాలు ఉన్నాయని గుర్తించాలని, అద విధంగా రాష్ట్ర జాతీయ స్థాయిలోనే అత్యుత్తమ క్రీడాకారులతో వారికి పరిచయం చేయించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ క్రీడా కేంద్రాల్లో శిక్షణ ఇప్పించాలన్నారు. ఈరోజు కేవలం ఆరు బ్యాండ్ పోటీలు నిర్వహిస్తున్నారని వచ్చే రోజుల్లో వీటిని వందకు పెంచాలని పెంచే విధంగా కృషి చేయాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు రోల్డ్ మోడల్ గా ఉండాలని ఇందుకోసం కృషి చేయాలి అన్నారు. రాష్ట్ర వ్యాయామ విద్య తనిఖీ అధికారి భానుమూర్తి రాజు మాట్లాడుతూ ఈరోజు జరిగిన పోటీలలో పైఫ్ బ్యాండ్ లో తాడేపల్లి గురుకుల పాఠశాలవిద్యార్థులు ,బ్రాస్ బ్యాండ్లలో కర్నూలు జిల్లా మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు, రెండవ స్థానంలో కెవిఎస్ వాల్తేరు విద్యార్థులు, మూడవ స్థానంలో కెవిఎస్ తిరుపతి చెందిన విద్యార్థులు విద్యార్థులు అదేవిధంగా బాలికలలో మొదటి స్థానంలో బ్రాస్ బ్యాండ్ పెంచల్ రెడ్డి స్కూల్‌కి చెందిన విద్యార్థులు , కెవిఎస్ మార్కాపురం చెందిన విద్యార్థులు, రెండవ స్థానంలో గెలుపొందినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డీఈవో పురుషోత్తం,డిప్యూటీడిఈఓ వరలక్ష్మి , పుల్లంపేట మండల అధ్యక్షుడు ముద్దా వెంకటసుబ్బారెడ్డి , సభ సంస్థల అధినేత నూకల శ్రీరాములు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## ఆడుదాం ఆంధ్ర క్రీడలపై కార్యక్రమంపై అవగాహన



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమంపై వాలంటీర్లకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించామని ఎంపీడీఓ జవహర్ బాబు, ఎంఈఓ శంకరయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 20వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాలు వయస్సు దాటిన క్రీడాకారులు ఆయా గ్రామ సచివాలయంలో ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడునన్నారు. కబడ్డీ, క్రికెట్, ఖోఖో, ఇతర క్రీడలకు సంబంధించిన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్, గ్రామ కార్యదర్శులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## హలో మాల - చలో మదనపల్లి

**కలికిరి మేజర్‌న్యూస్ :** హలో మాలచలో మదనపల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.టి.డి హరి పిలుపునిచ్చారు. బుధవారం కలికిరి మండలం మరికుంటపల్లి లో ఈ నెల 19 వ తేదీన మదనపల్లిలో జరగబోవు మాలమహానాడు 25 సంవత్సరాల విజయోత్సవ సభ కార్యక్రమం మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్టిడి హరి ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. కాబట్టి మదనపల్లి సి ఎస్ ఐ జె ఎస్ ఎం పంక్షన్ హాల్ దగ్గర జరిగే కార్యక్రమానికి కలికిరి మండలం నుంచి అధిక సంఖ్యలో మాల సోదరులు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మాల మహానాడు విద్యార్థి విభాగ అధ్యక్షుడు మలతోటి నరేష్, సహదేవ, శ్రీనివాసులు, సహదేవ, గిరిబాబు, బాబు, నారాయణ, వెంకటరమణ, గురునాథ, దినేష్ పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి అరెస్టు సరి కాదు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ మాచిరెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి అరెస్ట్ సహేతుకం కాదని ప్రొద్దుటూరు నియోజకవర్గం టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తీవ్రంగా ఖండించారు. బుధవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని అన్నా క్యాంటీన్ లో ఆయన మాట్లాడుతూ బిటెక్ రవి అరెస్టు సరికాదన్నారు. మొదట అరెస్ట్ చేస్తున్నారో, కిడ్నాప్ చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొందని, వచ్చింది పోలీసులో, కిడ్నాపర్లో తేల్చుకోలేని దుస్థితి, ఈ రాష్ట్రంలో నెలకొందని సురేష్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లబోతుల నాగరాజు, ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

## బిటెక్ రవి అరెస్ట్ హేయమైన చర్య :యమల మణికంత



**చెన్నూరు మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని అరెస్టు చేయడం హేయమైన చర్య అని చెన్నూరు ఐ టిడిపి చాంపియన్ యామల మణికంత అన్నారు. బుధవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొనితెలుగుదేశం పార్టీ నియోజకవర్గాల ఇంచార్జీలని నిర్భంది స్తోందన్నారు.ఒక ప్రక్క ముఖ్యమంత్రి మళ్ళీ 150 సీట్లతో గెలుస్తాం అంటూనే మరో ప్రక్క ఓటమి భయంతో ప్రతి పక్షాలను నాయకులను అక్రమ కేసులతో భయ బ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటములు సహజమని గతంలో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు హయాంలో ఇలా ఎప్పుడూ లేదని రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ గెలవడం ఖాయమన్నారు. పులివెం దుల నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా బీటెక్ రవి గెలవడం తథ్యమని ఆయన విజయాన్ని ఎవరు ఆపలేరని యామల మణికంత అన్నారు

## వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం




**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** అనారోగ్యం తాళలేక ఓ వృద్ధురాలు ఆత్మహత్యయత్నంకు ప్రయత్నించిన ఘటన పెద్ద మండ్యం మండలంలో బుధ వారం జరిగింది. పోలీసుల కథ నం మేరకు.. మం డలంలోని కలిచర్లకు చెందిన చౌడప్ప భార్య హేమావతమ్మ (65) గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. బుధవారం వెన్ను నొప్పి అధికం కావడంతో మనస్థాపం చెందిన ఆమె ఇంట్లో ఉన్న విషం తాగింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని వెంటనే 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమెకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటోంది. ఘటనపై పెద్దమండెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## భార్య బలవన్మరణానికి కారణమైన భర్త అరెస్ట్



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** భార్య బలవన్మరణానికి కారణమైన భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టుకు సంబంధించి మదనపల్లి 2టౌన్ ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా పలమనేరు వెలగటూరు కు చెందిన నీలకంఠరెడ్డి, మౌనికలు మదనపల్లి శ్రీరామ కళ్యాణ మండపం వద్ద అద్దింట్లో ఉంటూ ఫర్నిచర్ షాపు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం మౌనిక భర్తతో గొడవపడి ఉరి వేసుకుని మృతి చెందింది. ఈ కేసులో ఆమె భర్త నీలకంఠారెడ్డి, మరిది శ్రీకాంత్ రెడ్డి, అత్త కృష్ణవేణమ్మలను బుధవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# పాలకుల వైఖరి మారకుంటే పోరాటాలు తప్పవు

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ హెచ్చరిక



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** బుధవారం సాయంత్రం బద్వేల్ లోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన బద్వేల్, గోపవరం యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకుంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటీకరిం చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ చరిత్రను వక్రీకరిస్తూ, శాస్త్రీయ విద్యా విధానంతో కూడిన పాఠ్యాంశాలను తొలగిస్తూ, విద్యను కాషాయీకరించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానాన్ని బిజెపి పాలిత ప్రాంతాల్లోని పలు రాష్ట్రాలు అమలు చేయడం లేదని, అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అత్యంత వేగవంతంగా అమలు చేస్తున్నదన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే కుట్రతో రాష్ట్రంలోని జగన్ సర్కార్ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే పాఠశాలల విలీనం పేరుతో వేలాది ప్రభుత్వ పాఠశాలను మూసివేసి పేదలకు విద్య “అందని ద్రాక్షాలా” మార్చి వేసిందని విమర్శించారు. జగన్ సర్కార్ చర్యల వల్ల రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని, వేలాది ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. జగన్ సర్కార్ వల్ల ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒరిగిందేమీ లేదన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వారంలోపే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానన్న హామీని నిలుపుకోలేదన్నారు. పైగా సిపిఎస్ స్థానంలో గ్యారెంటెడ్ పెన్షన్ స్కీమ్ పేరుతో దుర్మార్గపూరితమైన గ్యారంటీ లేని పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగులను దగా చేశారని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం తమ అవసరాలకు వాడుకొన్నదని ఆయన ఆరోపించారు. ఉద్యోగులు తమ పిల్లల పెళ్లిళ్లు, విద్య, వైద్య ఖర్చులకు, గృహ నిర్మాణ అవసరాలకు తాము దాచుకున్న సొమ్ము నుండి రుణాలకు దరఖాస్తు చేసుకొని నెలల తరబడి ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం నుండి చెల్లింపులు లేవన్నారు. 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి అమలు చేయాల్సి ఉండగా, కమిషన్ ను ఏర్పాటు చేశారు గానీ, విధివిధానాలు రూపొందించి అమలు చేయడం మరిచారన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు డిఏ లతో పాటు, ఆరు డిఏ ల బకాయిలు, ఏపీజిఎల్ఐ రుణాలు, ప్రావిడెంట్ ఫండ్ రుణాలు, ఫైనల్ పేమెంట్లు, సరెండర్ లీవ్ మొత్తాలను చెల్లించడం లేదని విమర్శించారు.యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గురు ప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.శశిధర్ కుమార్ లు మాట్లాడుతూ జగన్ సర్కార్ ఉపాధ్యాయుల పట్ల కక్ష సాధింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే పాఠశాలల తనిఖీ పేరుతో ఉపాధ్యాయులను పనిగట్టుకొని వేధిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులనునిరంతరంబోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఖరి వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలని లేనిపక్షంలో తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూల దృక్పథం కలిగిన రాజకీయ పార్టీలకే రాబోయే ఎన్నికలలో తమ మద్దతు ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ బద్వేల్ మండల అధ్యక్షులు టి.శివ ప్రసాద్, ట్రెజరర్ ఎ.గురయ్య, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వీరదాసరి క్రిస్టఫర్,సి. కంచిరెడ్డి, ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, ఎస్.దేవా నందం, శ్రీధర్ రెడ్డి, పాలా శ్రీనివాసరెడ్డి, ఎస్,సుబ్బ రాజా, బి.వి.శ్రీనివాసులరెడ్డి, కె.సుధాకర్, ఎం. నరేష్, ఎస్.మస్తాన్ వల్లి, కొండయ్య, నరసింహులు, గౌస్‌బాషా,పి.తిరుపాల్ రెడ్డి, విశ్వనాథ్, ఆర్.వెంకట సుబ్బయ్య,ఎస్.తిరుపాలయ్య, పి.ఆర్థర్ పాల్గొన్నారు.





కడప నగరంలోని ప్రముఖ ప్రసిద్ధి చెందిన యాకూబ్ సాబ్ మసీదుకు సంబంధించిన గోడను కూల్చివేత కార్యక్రమంలో భాగంగా కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ మరియు అఖిల పక్షం నేతలు కడప నగర కమిషనర్ సాయి ప్రవీణ్ చందు అందరూ కలిసి ఈరోజు ఈ మసీదు యొక్క ప్రాంగణంను అంతా పరిశీలించడం జరిగింది పరిశీలించిన అనంతరం ముస్లిం మైనార్టీ లా మనోభావాలు దెబ్బతినకుండా గౌరవిస్తూ సరైన న్యాయం చేస్తామని చెప్పి కడప కమిషనర్ సాయి ప్రవీణ్ చందు హామీ ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో వి ఎస్ నిసార్, సలావుద్దీన్, సత్తార్, నజీర్ అహ్మద్ , నాజర్ అలీ, ఫరూక్ ,సయ్యద్ రెహమాన్, ఇమ్రాన్, ముస్లిం మత పెద్దలు మరియు మైనార్టీ నేతలు భారీ సంఖ్యలో పాల్గొని చర్చించడం జరిగింది...

## తహశీల్దార్ పుల్లారెడ్డితో సాయి కిషోర్ రెడ్డి

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం లో స్థానిక తహశీల్దార్ వివిధ రకాల రైతుల సమస్యలపైన తహశీల్దార్ పుల్లా రెడ్డిని బుధవారం కలిసి వెంటనే సమస్యలు పరిష్కరించాలని మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి కోరారు.మండలంలో ఎక్కువగా భూ సమస్యలు గురించి వివరిస్తూ, ఎవరికి ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కొమ్మిరెడ్డిసుబ్బారెడ్డి,సానుగారి సుబ్బారెడ్డి, మారే సుకుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీటెక్ రవి అరెస్టు అప్రజాస్వామికం : మల్లికార్జున రెడ్డి

**చెన్నూరు మేజర్ న్యూస్:** పులివెందుల తెలుగుదేశం పార్టీ బాధ్యుడు బీటెక్ రవి ని అక్రమంగా అప్రజా స్వామికంగా అరెస్టు చేశారని టీడీపీ నాయకులు గుమల్ల మల్లికార్జున రెడ్డి మండిపడ్డారు.బుధవారం మల్లికార్జున రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రాక్షస పాలనను బీటెక్ రవి అరెస్టు నిదర్శనమని ఎప్పుడో జనవరి నెలలో జరిగినటువంటి చిన్న సంఘటనను ఆధా రంగా చేసుకుని పోలీసులు బీటెక్ రవిని అటకా యించి అరెస్టు చేయడం దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు.ప్రజలు ఆయనను కిడ్నాప్ చేశారు అనుకునే పరిస్థితి పోలీసులు తీసుకువచ్చారన్నారంటే ఈ రాష్ట్రంలో ఆ ప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్న విషయం ప్రజలందరూ గమనించాలన్నారు.వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు తీవ్రమైనటువంటి వ్యతిరేకత ప్రజల్లో రావడంతోపాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో కూడా రామ్ గోపాల్ రెడ్డికి మెజార్టీ రావడం ఇటువంటి విషయాలన్నీ జీర్ణించుకోలేనివి జగన్మోహన్ రెడ్డి ఇటువంటి చర్యలకు పాల్పడటం చాలా దుర్మార్గమైనటువంటి విషయమన్నారు. పులివెందుల నియోజకవర్గంలో ప్రతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చేసేటువంటి అన్ని కార్యక్రమాలు బీటెక్ రవి సారథ్యంలో విజయవంతం కావడంతో జగన్మోహన్ రెడ్డి ఓడిపోతాననే భయంతోనే అరెస్టు చేశారన్నారు.వైసీపీ ప్రభుత్వానికి పతనమయ్యే రోజు దగ్గరకు వచ్చిందన్నారు. ప్రజాసేవ చేసి ఉంటే



జగన్మోహన్ రెడ్డి ఇటువంటి చర్యలకు పాల్పడేవారు కారని 175 కు 175 సీట్లు అన్న జగన్మోహన్ రెడ్డికి ఈ భయం ఎందుకు కలిగిందోనని ప్రశ్నిం చారు.బీటెక్ రవిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన

### ఏ వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలం పందిళ్ళపల్లె లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. నాలుగున్నరేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రగతిపథంలో నిలపడాన్ని శ్రీకాంత్ రెడ్డి ప్రజలకు వివరించారు. పందిళ్ళపల్లెగ్రామానికి చేసిన మంచిని గణాంకాలతో సహా కళ్లకు కట్టినట్లు వెల్లడించి సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు. జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో 99.5 శాతం హామీలను సీఎం వైఎస్ జగన్ అమలు చేసి మాట నిలబెట్టుకోగా 2014లో చంద్రబాబు వ్యవసాయ, డ్వాక్రా రుణాలను మాఫీ చేయకుండా నిలువునా మోసగించిన తీరును వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర నాథ్ రెడ్డి, సర్పంచులు బాబు, వెంకటనారాయణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఉదయగిరి ఎల్లమ్మ, జే సి ఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గ్రామ వాలంటీర్లు వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవిద్యపై మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన కార్యక్రమం




**కలసపాడు మేజర్న్యూస్ :** కలసపాడు మండలం లోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలికలకు ఎఫ్సీఎన్ ఫౌండేషన్ స్థాపకులైన డాక్టర్ గీత , టామ్ ల సౌజన్యంతో, మదర్ తెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య విద్య పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి, మరియు చిత్తా ప్రజల రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో ఎనిమిదవ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఆరోగ్య విద్యా విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదర్ తెరెసా ఫౌండేషన్, చిత్త మేరీ ప్రజ్వల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలికలకు 12 సంవత్సరాల నుండి శరీరంలో వివిధ రకాలైన మార్పులు చెందుతూ ఉంటాయని, అన్నారు. ఆ మార్పుకు అనుగుణంగా మనము తినే ఆహార పదార్థాలు, చేసే వ్యాయామం, సక్రమంగా ఉన్నట్లయితే, బాల బాలికలు అనారోగ్యా లకు గురికాదని ఆమె తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలు కూడా చేసుకుంటున్నారని, అలా చేయటం వల్ల రాబోయే కాలంలో తల్లికి రక్తహీనత కలిగే అవకాశం ఎంతైనా ఉందని అన్నారు. ఇలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా బాల బాలికలు వివాహ వయస్సు 21 సంవత్సరములు వచ్చిన తర్వాత వివాహము చేసుకో వడం మంచిదని ఆమె తెలిపారు. అనంతరం మహిళలకు వచ్చే అనారోగ్య పరిస్థితులను గురించి విద్యార్థులకు వివరించారు. . అనంతరం బాలికలకు ఆరోగ్య విద్య పుస్తకాలను అందించారు.

## ప్రభుత్వం చేపట్టిన ప్రైమ్ 20 విధానాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్లు నిరసన

**మైదుకూరు మేజర్న్యూస్** : మైదుకూరులోని కడప రోడ్ లో ఉన్నటువంటి సర్వేపల్లి రోడ్డులో మైదుకూరు దస్తావేజు లేఖరులు నిరసన ప్రభుత్వం వారు చేపట్టిన ప్రైమ్ 2.0 విధానాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలని నిరసన చేపట్టడం జరిగింది.కడప జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న దస్తావేజు లేఖరుల నిరసన కార్యక్రమంలో భాగంగా మైదుకూరు దస్తావేజులేఖరులురెండవరోజునిరసనకార్యక్రమంలో పాల్గొని నిరసనలు చెయ్యడం జరిగింది.దస్తావేజులేఖరులకట్టారిరవిబాబు, సుధీర్, శ్రీనివా సులురెడ్డి, ఎస్ బి. శ్రీను , కటారి ప్రేమ్ కుమార్, రఫీ, సామియల్, ఆంజనేయులు, స్టాంప్ భాస్కర్, వనిపెంటభాస్కర్ ,శ్రీను, రవి, నారాయణ పాల్గొని నిరసనలు చేయడం జరిగింది.



## వంకలు మావే వాగులు మావే ఖాళీ స్థలం ఎక్కడ కనిపిస్తే అక్కడ స్లాప్ వేసేస్తాం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోనిబ్రహ్మంగారి మఠంలో రోజురోజుకు మితి మీరుతున్న అక్రమ కట్టడాలు చోద్యం చూస్తున్న అధికారులు ప్రముఖ పుణ్యక్షేత్రం నుండి వ్యర్థాలను తొలగించే వంకను పూర్తిగా కబ్జాకు గురి చేస్తున్న అక్రమ దారులు కేవలం నోటీసులకు మాత్రమే పరిమితం అవుతున్న రెవెన్యూ అధికారులు వారి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు కాలవల నుంచి వచ్చే వ్యర్థాలను తొలగించడానికి ఎటువంటి వీలు లేకుండా పూర్తిస్థాయిలో వంకలను ఆక్రమించి స్లాపులు వేస్తుంటే అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తనట్లు చోద్యం చూస్తున్నారే కానీ ఇదేమని ప్రశ్నించే అధికారి లేదు అక్రమ కట్టడాలకు ఊతమిస్తున్నారంటూ గ్రామ ప్రజలు వాపోతున్నారు.

## డిసెంబర్ 3న సచివాలయ ఏఎన్ఎమ్స్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**
ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 3వ తేదీన విజయవాడ లో జరిగే ఏఎన్ఎమ్స్ రాష్ట్ర స్థాయి సదస్సు ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణ సాంబశివ.గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స యూనియన్ జిల్లా కార్యదర్శి ఎల్లమ్మ కోరారు బుధవారం రాజంపేట స్థానిక ఏఐటీయూసీ కార్యా లయంలో గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స యూనియన్ సమావేశం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం ఏఎన్ఎమ్స ఆన్ లైన్ యాపులు కారనంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ సమస్యలు తలెత్తడం కారనంగా ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి ఇబ్బందిగా ఉందన్నారు.ఒకవైపున అధికారుల వత్తిళ్లు మరోవైపున ఆన్ లైన్ యాపులు కారనంగా మహిళా ఏఎన్ఎమ్స అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ఏఎన్ఎమ్స వర్క్ చేయాలని అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని,అనేక రకాల సర్వేలు ఒకేసారి చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, యూనిఫాం అలవెన్సులు ఇవ్వాలని, సచివాలయం ఏఎన్ఎమ్స ను గ్రేడ్ -3 నుంచి, గ్రేడ్ -2కు మార్చి జీఓ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం ఎస్ రాయుడు, ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్, ఏఎన్ఎమ్స షాహిదా, మాధవి,సుబద్ర, రమాదేవి, శంకరమ్మ, రామలక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## రామిరెడ్డికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే మేడా



**వీరబల్లి మేజర్న్యూస్ :** వీరబల్లి మండలంలోని పెద్దివీడు గ్రామం రూకవాండ్లపల్లెకి చెందిన చిన్న రామిరెడ్డి అనారోగ్యం కారణంతో మరణించిన విషయం తెలిసిన రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు .రామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పెద్దివీడు సర్పంచ్ నాగిరెడ్డి,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ వ్యాస రచన డ్రాయింగ్ పోటీలు



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** స్థానిక పట్టణం రామేశ్వరం లోని బాల బాలికల గ్రంథాలయం ఆద్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. 6.7 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు 8.9తరగతుల విద్యార్థులకు పచ్చదనం పరిశుభ్రత అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు, 10వతరగతి విద్యార్థులకు మీకు నచ్చిననీతికథఅనేఅంశంపైవ్యాసరచనపోటీలునిర్వహించారు. ఈ పోటీ లకు89 మంది విద్యా స్థులు హాజరయ్యారు. ముఖ్య అతిధులుగా ఇంచార్జ్ హెడ్ మాస్టర్ ఉపాధ్యాయలు నరేష్, మురదర్ వెంకటసుబ్బయ్య గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇహింసాహెబ్, రవిబాబు పాల్గొన్నారు

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

### – మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ ధీమా

**మదనపల్లె,మేజర్న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయ మని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం చంద్రాయన్ గుట్ట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోయ నగేష్ కు మద్దతుగా ఎస్.రెడ్డి సాహెబ్ నిర్వహిం చారు.బుధవారం హైదరాబాదులోని పాతబస్తీ ఎంఐఎం పార్టీ అసదుద్దీన్ ఒవైసీ ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రాయన్ గుట్ట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న బోయ నాగేష్ విజయం కోసం ఎన్నికల ప్రచారంలో మదనపల్లి కాంగ్రెస్ పార్టీ బాద్యులు ఎస్.రెడ్డి సాహెబ్ సురేంద్ర రెడ్డి,మహబూబ్ పీర్,గుల్షన్లతోపాటు పత్తికొండ బాద్యులు బోయ క్రాంతి నాయుడులతో కలసి నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టి కాంగ్రెస్ పార్టీ విజయానికి ఓటు ద్వారా మద్దతు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలఅభివృద్ధిజరుగుతుందని,నిరుద్యోగ సమస్య పరిష్కారం, ఉపాధి కల్పన,రైతులకుగిట్టుబాటుధరలు,మహిళకు ఉచిత రవాణాతోపాటు అధిక ధరలకు కళ్లెం పడాలంటే కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు.

